ప్రజాశక్తి

ఆదివారం 24 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పెరిగిన చలి పులి

- పొగ మంచు ప్రారంభం
- గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో మంచు కప్పేసిన రోడ్లు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో చలితీవ్రత పెరుగుతోంది. మంచు కురవడం ప్రారంభం అయింది. గత కొన్ని రోజులుగా ఉదయం 9 గంటల వరకు సూర్యుడు కన్పించకుండా ఎటుచూసినా మంచుతెరలు కన్పిస్తున్నాయి. జాతీయ రహదారిపై మంచు వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనబడక డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల గుంటూరులోని కంకరగుంట ఫ్లైవోవర్‌పై కారు డివైడర్‌ను ఢీకొని కారులోని మహిళ మృతి చెందారు. మంచువల్ల చిన్నారులు, వృద్దులు ఉదయాన్నే బయటకు రాలేకపోతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు మఫలర్లు, స్వెట్టర్లు ధరిస్తున్నారు. మంచువల్ల క్రీడాప్రాంగణాల్లో వాకర్స్ సంఖ్య తగ్గుతోంది. మంచులో బయటకు రావడం వల్ల వృద్దులకు ఆరోగ్య సమస్యలు వస్తుండటంతో చాలా మంది బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. రాత్రి 10 గంటలకు మంచు కురవడం ప్రారంభం అవుతోంది. ఉదయాన్నే పొలాలకు వెళ్లే వ్యవసాయకార్మికులు, ఉద్యోగాలకు వెళ్లే వారు మంచులోనే పలు జాగ్రత్తలతో తరలి వెళ్లడం కనిపించింది. మంచులో తిరగడం వల్ల నుమోనియా రోగులకు, పిల్లలకు ఆస్మా సమస్యవస్తోందని చెబుతున్నారు. ఆస్తామా రోగులకు చికిత్సలు అందించే ఆస్పత్రుల్లో రద్దీ పెరిగింది. చలి తీవ్రత ప్రభావంతో జలుబు, దగ్గు,ఆయాసం వంటి రోగుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు తెలిపారు. ప్రధానంగా వృద్దులు, పిల్లలు చలి గాలులకు అల్లాడుతున్నారు. ప్రజలు ఫ్యాన్లు వినియోగం కూడా తగ్గించారు. అయితే ఫ్యాన్ వినియోగిస్తే చలి, వినియోగించకపోతే దోమలతో అల్లాడు తున్నారు. చలి గాలుల వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గింది. 80 శాతం మంది ఎసిల వినియోగం నిలిపివేశారు. రోజుకు 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం కాగా ప్రస్తుతం 16 మిలియన్ యూనిట్లు వినియోగం కూడా జరగడం లేదు. పగటి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. చలి తీవ్రత, పొగ మంచుతో పాటు జిల్లాలో మద్యాహ్నం వరకు చాలా ప్రాంతాల్లో ఎండ రాకుండా మూగ ఎండ కాస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల నుంచి 26 డిగ్రీలకు తగ్గింది. రాత్రి వేళ కనిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీలకు తగ్గింది. గత వారం రోజులుగా సాయంత్రం 7 గంటలకే చలి వాతావరణం ఏర్పడుతుంది. దీంతో రాత్రి 9 గంటలకే రహదారులపై జనసంచారం తగ్గుతోంది. జిల్లాలోని ప్రధాన రహదారులపై వాహనాల సంఖ్య కూడా ఉదయం 9 గంటలవరకు తక్కువగానే కన్పిస్తున్నాయి. పొగమంచు రహదారులను కమ్మేయడంతో ఉదయం పూట చిరువ్యాపారులు కూడా సరిగా వ్యాపారాలు సాగక ఇబ్బంది పడుతున్నారు.చలి తీవ్రతతో శీతలపానియాల దుకాణాలు, ఐస్ క్రీంపార్లర్లు వెలవెలబోతున్నాయి.

పల్నాడు జిల్లా బాలోత్సవం భళా

5 లో

ఎర్ర కలువ నాటికలో ఒక దృశ్యం

ఉత్సాహంగా నంది నాటకోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన నాటక కళాకారులతో గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సందడినెలకొంది. రాష్ట్రస్థాయి నందినాటకోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానుండటంతో వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. నాటకోత్సవాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ ప్రారంభించారు. నందినాటకోత్సవాల్లో భాగంగా తొలుత శ్రీకాళహస్తీశ్వర మహాత్యం (భక్తకవి సత్కీర) పద్మ నాటాకాన్ని ప్రదర్శించారు. తరువాత ఎర్రకలువ సాంఘీక నాటకాన్ని వేశారు. నాన్న నేనొచ్చేస్తా అనే మరో నాటాకాన్ని ప్రదర్శించారు. మొత్తం మూడు నాటకాలతో కళాకారులు సభికులను ఆలరించారు. సినిరంగంతో పాటు సామాజిక మాధ్యమాలు ఎన్ని వచ్చిన ప్రాచీన కాలం నుంచి వచ్చిన నాటకరంగంకే అధిక ప్రాధాన్యత ఉందని, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. రాష్ట్ర చలన చిత్ర టీవి నాటక రంగ అభివద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కష్ణ మురళి మాట్లాడుతూ అర్హత ఉన్న వారికే నంది అవార్డులు ప్రదానోత్సవం చేయాలని సిఎం జగన్ ఆదేశాల మేరకు కళారంగంలో నిష్ణాతులైన 27 మందిని న్యాయ నిర్ణేతలుగా ఎంపిక చేశామ న్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టి.వి. థియేటర్ డెవలప్మెంట్

2 లో

పల్నాడు జిల్లా అమరావతిలో కృష్ణానదిలో దిగి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడీల నిరసన హోరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వం దిగొచ్చి వేతనాల పెంపు గ్రాట్యుటీ అమలు చేసే వరకు అంగన్వాడిల ఉద్యమాన్ని కొనసాగించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు గద్దె ఉమశ్రీ అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన నిర్మాధిక సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట స్టేషన్ రోడ్ లోని గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. శనివారం సమ్మె శిబిరాన్ని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు గద్దె ఉమశ్రీ, ఐద్వా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి రజిని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ తాళాలు పగులగొట్టి సెంటర్ తెరిచినా చిన్నారులను పంపించేందుకు

2లో

నరసరావుపేటలో మద్దతు తెలుపుతున్న గద్దె ఉమశ్రీ

26న సిఎం నల్లపాడుకు రాక

ఏర్పాట్లు పరిశీలించిన ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఈనెల 26వ తేదీ నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూలుకు సిఎం జగన్ వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర, జిల్లా అధికారులు శనివారం పరిశీలించారు. రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక సాంస్కతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సి. ప్రధ్యుమ్న, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి,ఎస్పి ఆరీఫ్ హఫీజ్, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, శాప్ మేనేజింగ్ డైరెక్టర్ ధ్యాన చంద్ పరిశీలించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాట్మెంటన్ క్రీడంశాలకు సంబంధించి ఆట స్థలాలను పూర్తిగా సిద్ధం చేయాలన్నారు. ఆటల పోటీల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి

2లో

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

అంగన్‌వాడీల సమ్మెకు వామపక్షాల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. శనివారం బ్రాడీపేటలోని సిపియం కార్యాలయంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపియం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం సరికాదన్నారు. ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని కోరారు. తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయాలు జీతం పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. తెలంగాణలో అంగన్‌వాడీ టీచర్‌కు రూ.13650లు, హెల్పర్స్‌కు రూ.7800లు ఇస్తున్నారన్నారు. ఎపిలో మాత్రం రూ.11500లు, రూ.7వేలు ఇస్తున్నారని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్‌వాడీలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్లారన్నారు. అన్ని పార్టీలు సమ్మెను బలపర్చాలని కోరారు. సమ్మె విచ్చిన్నానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, సెంటర్ల తాళాలు పగలగొట్టడం, సచివాలయ ఉద్యోగులతో సెంటర్లు నడిపించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సమస్యను పరిష్కరించకపోగా ప్రజా ప్రతినిధులు సమ్మెపై అనుచిత వాఖ్యలు చేయడం వారిని అవమానించటమేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే

2లో

అంగన్వాడీల నిరసన హోరు

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులు ఇష్టపడడం లేదని లబ్ధిదారులు కూడా కొత్త వ్యక్తుల దగ్గరికి వెళ్లి పోషకాహారం తీసుకోవడం లేదని పేర్కొన్నారు. మొక్కుబడిగా సెంటర్ లు తెరిచి ఒక గంట తర్వాత సెంటర్ మూసి వేస్తున్నారని ఇదంతా అంగన్వాడీలను భయపెట్టేందుకు మాత్రమేనని అంగన్వాడీలు భయపడకుండా నిర్బంధాలను ఎదుర్కొని హక్కులు సాధించేవరకు నిరవధిక సమ్మె కొనసాగించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వైసిపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అనేకమార్లు యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లినప్పటికీ అంగన్వాడీల సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం దౌర్జన్యంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం అంటే పరోక్షంగా అంగన్వాడీల పై దాడి చేసినట్లేనని భావిస్తున్నామన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాల పెంపు కోసం 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే పదవి విరమణ వయసు, పరిహారం పెంపు వంటి కంటి తుడుపు జీఓలతో వేతనాల పెంపు కోసం కొంత సమయం ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం అంగన్వాడీలను మరోసారి మోసం చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. డిమాండ్లను ఆమోదించే వరకు సమ్మె విరమించకుండా పోరాడాలని పిలుపునిచ్చారు.ఐద్వా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి రజిని మాట్లాడుతూ యూనియన్ నాయకులను చర్చలకు పిలిచిన ప్రభుత్వం మంత్రుల ద్వారా చర్చలు జరిపి ప్రధాన సమస్యలను కాకుండా చిన్నచిన్న కోరికలు తీరుస్తామని వేతనాల పెంపుకు సమయం ఇవ్వాలని కోరడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శన మన్నారు. సమ్మె చేపట్టింది వేతనాల పెంపు కోసం, గ్రాట్యుటీ ప్రధాన అంశాలని పేర్కొన్నారు వెంటనే చర్చలు జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి నాయకురాలు శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో అంగన్వాడిని సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివకుమారి సిఐటియు నాయకులు నిర్మల, కవిత, మాధవి, ఏఈటిఈసి నాయకులు వరహాలు, షేక్ హసీనా, షేక్ షణ్వాజ్, బి విజయకుమారి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు వామపక్షాల మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

స్పందించకపోతే అంగన్‌వాడీలకు మద్దతుగా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పి.ఎఫ్, ఇ.యస్.ఐ. పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. అంగన్‌వాడీలకు గతంలో 1000రూపాయలు జీతం పెంచి, వారికి ఇస్తున్న రూ. వితంతు పెన్షన్లు రద్దు చేశారన్నారు. అలాగే గతంలో ఇచ్చే టి.ఎ, డి.ఎలు రద్దు చేశారన్నారు. జూన్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాలన్నారు. సమావేశంలో సిపిఐ(ఎమ్.ఎల్) జిల్లా నాయకులు యు.నాగేశ్వరరావు, సిపిఐ(ఎమ్.ఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు ఎల్.భాస్కరరావు, ఎమ్.సిపిఐ నాయకులు కె.శ్రీధర్, సి.పి.ఐ (ఎమ్.ఎల్) ప్రజాపోరు జిల్లా నాయకులు పి.కోటేశ్వరరావు, వి.సి.కె. పార్టీ జిల్లా నాయకురాలు జయసుధ, సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, ఈమని అప్పారావు, కె.నళీనీకాంత్, నాయకులు ఎమ్.ఎ.చిష్టీ, దండా లక్ష్మీ నారాయణ, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

26న సిఎం నల్లపాడుకు రాక

(మొదటిపేజీ తరువాయి)

అధికారులతో చర్చించి సూచనలు అందించారు. అధికారులకు ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్డీఓ పి. శ్రీఖర్, డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ, తహసీల్దార్ సాంబశివరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. లయోలా పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ మైదానం లో చుట్టుప్రక్కల ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను, కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు అధికారులను మరియు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ బందోబస్తుకు సంబంధిం చిన ఏర్పాట్లను జిల్లాఎస్పి పోలీసు అధికారులతో సమీక్షించారు.

కళ్లకు గంతలు కట్టుకుని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నరసరావుపేటలో నిరవధిక సమ్మెలో సమగ్ర శిక్షా ఉద్యోగులు

సత్తెనపల్లిలో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యా వ్యవస్థలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంది. శనివారం ఉద్యోగులు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం స్పందించాలని నినదించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరం వద్దకు ఎంఈఓ- 1,2 సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరూ సమ్మెబాట పట్టడంతో విద్యా వ్యవస్థకు సంబంధించిన అనేక కార్యక్రమాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. నెలలో చివర కావడంతో జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజన సంబంధిత కార్యక్రమాలు ఆయాల వేతనాలు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు మండల స్థాయిలో కంప్యూటర్ లో అప్లోడ్ చేయాల్సి ఉండగా ఈ పనులన్నీ నిలిచిపోవడంతో వేతనాలు చెల్లింపులు కూడా నిలిచిపోతాయన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి బియ్యం, చిక్కిలు ,కోడిగుడ్లు తదితర పూర్తి వివరాలు కూడా లేక సరఫరా కావటం అసంభవమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి సైన్స్ డే కార్యక్రమాలు కూడా నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తుందని ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు , ఎంఈఓ 2 సత్తెనపల్లి ఏ రాఘవేంద్రరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెలో పాల్గొన్న సీఆర్పీలు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర సిబ్బంది ఎం ఆర్ సి ఆవరణలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా వారు చేస్తున్న పోరాటానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండల ఉపాధ్యాయుల వద్ద నుండి సేకరించిన ఆర్థిక సహాయాన్ని ఆయన వారికి అందజేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండల అధ్యక్ష,కార్యదర్శులు నంబుల విష్ణుమూర్తి, రవీంద్రనాథ్ ఠాగూర్ లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల గత నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డి కిషోర్ కుమార్, పాలెపోగు రమేష్ బాబు, తాజుద్దీన్ ,ఎం శ్రీను ,సాయిబాబు, పుప్పాల శేషగిరి,రాజేశ్వరరావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నంది నాటకోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతున్న పోసాని కృష్ణమురళి

కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ మరియు ఎక్స్ అఫిషియో సెక్రటరీ సమాచార పౌరసంబంధాల శాఖ టి. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కళారంగానికి తల్లిలాంటి నాటకరంగాన్ని ప్రోత్సహించాలని, కళారంగంపై ఆధారపడిన పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం ఈ నాటకోత్సవాలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. నందినాటకోత్సవాలకు వచ్చిన 115 ఎంట్రీలను ప్రాథమికంగా సెప్టెంబరు నెలలో వారి ప్రదేశాలకు వెళ్ళి న్యాయనిర్ణేతలు పరిశీలించి 38 నాటికలను తుది ప్రదర్శనలకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. నంది నాటకోత్సవాలను 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నా మన్నారు. ఐదు విభాగాల్లో జరిగే ప్రదర్శనాలో వివిధ కేటగిరిల క్రింద మొత్తం 70 కి పైగా బహుమతులు అందించే అతి పెద్ద భగీరథ ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాటకోత్సవాల నిర్వహణకు ఎఫ్ డీ సీ తో పాటు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ , జిల్లా అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. నందినాటకోత్సవాలకు వచ్చే కళాకారులకు, న్యాయనిర్ణేతలకు, రవాణా, వసతి, భోజన తదితర అన్ని అంశాలను సక్రమంగా అందించేలా ఎఫ్ డీ సీ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి వారం రోజుల నుంచి స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నంది నాటకోత్సవాలలో భాగంగా అత్యుత్తమమైన 38 నాటకాలను వీక్షించేందుకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి, మంత్రి వర్యులకు దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం ప్రాంగణంగా నామకారణం చేసిన ప్రాంగణంలో నందినాటకోత్సవాలను నిర్వహించటం గుంటూరుకు దక్కిన సముచిత గౌరవంగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వవిప్ లేళ్ల అప్పిరెడ్డి,మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ సజీల, గ్రంథాలయసంస్థ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ ఛైర్ పర్సన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సహాయక కార్పోరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ , ఆర్డీవో శ్రీకర్, ఎఫ్ డీ సీ మేనేజరు శేషసాయి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆర్జేడీ కిరణ్, రిటైర్డ్ ఆర్జేడి జాన్సన్ పాల్గొన్నారు.రాష్ట్ర చలన చిత్ర టీవి మరియు నాటక రంగ అభివద్ది సంస్థ ఛైర్మన్ పోసాని కష్ణ మురళి మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి వీధినాటికలను ప్రోత్సహించటానికి నందినాటకోత్సవాలలో వీధీనాటికలకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వీధి నాటికలకు రూ.2 లక్షల పారితోషికం , బహుమతులు అందివ్వనున్నట్టు తెలిపారు.

సిఎం పర్యటనకు ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-గుంటూరు

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

నల్లపాడులోని లయోలా స్కూల్ ప్రాంగణంలో ఈనెల 26న జరిగే ఆడుదాం ఆంధ్ర ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి పాల్గొంటారని, పర్యటన విజయవంతంకు జిఎంసి చేపట్టాల్సిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి విభాగాదిపతులను ఆదేశించారు. శనివారం చుట్టగుంట నుండి లయోలా స్కూల్ వరకు ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళికాధికారులతో కలిసి పర్యటించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. లయోలా స్కూల్ పరిసరాల్లో, సిఎం పర్యటన మార్గాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్యాంగ్ వర్క్ ద్వారా రోడ్ల స్వీపింగ్, బ్రషింగ్, క్లీనింగ్, హై బర్మ్ తొలగింపు పనులు వేగంగా జరిగేలా ఇన్స్పెక్టర్లకు విధులు కేటాయించాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు లేకుండా పట్టణ ప్రణాళికాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డివైడర్లకు పెయింటింగ్, రోడ్లకు అవసరమైన ప్రాంతాల్లో మరమత్తులు, లయోలా గ్రౌండ్‌ను సిద్ధం చేయడానికి అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచాలనిన్నారు. పర్యటనలో ఎస్.ఈ.(ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో కబాడి ఆడిన సర్కార్

ఆడుదాం ఆంధ్రపై విద్యార్థి, యువజన సంఘాల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గత ఐదేళ్లుగా యువతనిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం కబాడీ ఆదుకుందని, ఇప్పుడు ఆడుతుంది ఆడుదాం ఆంధ్ర పేరుతో యువతను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుందని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కష్ణ,జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్సులు బందెల నాసర్ జి ,షేక్ వలి లు ,ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు కరీం అడుగుదాం ఆంధ్ర కార్యక్రమంలో కాబడి ఆడుతూ మండి పడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ జాబ్ క్యాలెండరు విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ "అడుగుదాం ఆంధ్ర ఇది ఉద్యోగాల వేట నిరుద్యోగుల మాట" పేరుతో తెలుగుయువత,జనసేన యువజన విభాగం, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో స్థానిక బందావన్ గార్డెన్స్ లో శనివారం కాబడి పోటీలు నిర్వహించారు. రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎపి యువత జీవితాలతో కబాడీ ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .26వ తేదీన ఒకపక్క ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతుంటే మరోపక్క రెండు నెలలలో టెన్త్ పరీక్షలు డిగ్రీ సెమిస్టరు పరీక్షలు జరుగుతుంటే ఇప్పుడు ఆటలపోటీలు పెట్టడం దారుణం అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి మాట్లాడుతూ జగన్ ఆడుదాం ఆంధ్రా అంటూ మరో కొత్త నాటకానికి తెరతీసారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షైక్. వలి లు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ముఖ్యమంత్రి నేడు ఆడుదాం ఆంధ్ర అని పేరుతో కోట్ల రూపాయలను వధా చేస్తూ నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ కరీం మాట్లాడుతూ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో 1345 మంది ఆంధ్ర రాష్ట్ర నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య జనసేన యువజన నాయకుల చామర్తి ఆనంద్ సాగర్ , తిరుమల శెట్టి కిట్టు,తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్,అధికార ప్రతినిధి షేక్ షకూర్,కార్యనిర్వాహ కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు , కార్యదర్శి మాచవరపు దాసు, ఎన్ఏయు ఐ జిల్లా నాయకులు తిరుమల రావు,ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శశి తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ కొట్టి గొర్రెల కాపరి, జీవాలు మృతి

మృతుడు యంపరాల పూర్ణ చంద్రరావు

ప్రజాజాక్తి-చిలకలూరిపేట

జీవనోపాధి లేక జీవాలకు మేత కోసం వలస పోయే క్రమంలో రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి చెందారు. మార్టూరు నుంచి నాదెండ్ల మండలం వలస వెళ్తూ తాతపూడి వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ప్రమా దానికి గురై 8 జీవాలు,వాటి యజమాని అక్కడిక్కడే మృతి చెందిన సంఘ టన శనివారం తెల్లవారుజామున జరిగింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం సుమారు 500 (గొర్రెలు,మేకలు, పొట్టే లు) జీవాలతో 8 మంది యజమానులు మార్టూరు దాని చుట్టు పక్కల మేత దొరకకపోవడంతో నా దెండ్ల దాని చుట్టు పక్కల పత్తి పంట అయి పోయిన చేలను కొనుగోలు చేసి అక్కడే మేపుకునేందుకు జీవాలతో కలిసి వీరందరూ వెళుతున్నారు. ఈ క్రమంలో ఒంగోలు వైపు నుంచి గుంటూరు వై పు వేగంగా వెళ్తున్న మినీ లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనే వెళ్తున్న 56 గొర్రెల యజమాని యంపరాల పూర్ణ చంద్రరావు (39) అనే వ్యక్తిని ఢీ కొట్టింది. గొర్రెల మందలోకి లారీ దూసుకు పోయింది. ఈ ఘటనలో పూర్ణ చంద్ర రావు అక్కడి కక్కడే మృతి చెందారు. ఇతనికి ఇద్దరు చిన్న పిల్లలు, భార్య వున్నారు. అతనికి సంబం ధించిన 8 గొర్రెలు కూడా అదే స్థలంలో మృతి చెందాయి. మరో నాలుగు గొర్రెలకు తీవ్రంగా దెబ్బలు తగిలాయి. ఢీ కొట్టిన లారీ ఆపకుండానే గుం టూరు వైపు వెళ్లిపోయింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ రవికృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ మృతి

ప్రజాశక్తి,-యడ్లపాడు

మండలకేంద్రం యడ్లపాడులోని కంసాలి వీధికి చెందిన వాలంటీర్ శరత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు శనివారం శరత్ నివాస గృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. పార్టీ యడ్లపాడు మండల ప్రెసిడెంట్ గంటా శంకరరావు, యడ్లపాడు మండల జెసిఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, కల్లూరి బుల్ల బ్బాయి, కర్నాటి సుబ్బారావు,వైసిపి పట్టణ అధ్య క్షులు తలహాఖాన్ ,మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, షేక్ నాగూర్, ఇక్బాల్ పాల్గొన్నారు.

భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త ఎం. రాజేష్ నాయుడు

పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు

280.33 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మహిళ మెడలలోని బంగారు ఆభరణాలు లాక్కుని పారిపోయే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం విలేకరుల సమావేశంలో ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి వివరించారు. నిందితుడు షేక్ కృపా రావు ప్రకాశం జిల్లా ఒంగోలులోని విజయనగర్ కాలనీకి చెందిన వ్యక్తి అని చెప్పారు. అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి మార్గంలో నకరికల్లు పోలీసులు సాధారణ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న కృపారావును అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

పల్నాడు జిల్లాలో గురజాల, నరసరావుపేట, సత్తెన పల్లి సబ్ డివిజన్ లో పలు పోలీస్ స్టేషన్లతో పాటు, గుంటూరు జిల్లా నల్లపాడు, నగరంపాలెం, పట్టాభిపురం, బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు కేసులలో ఒంటరిగా, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న మహిళల మెడలలోని బంగారు ఆభరణాలను అప హరించాడని, పోలీసుల విచారణలో తాను చేసిన నేరాలు ఒప్పుకున్నా డని చెప్పారు.

బంగారు ఆభర ణాలు దాచిన ప్రాంతంలో సోదాలు చేసిన పోలీ సులు 280.33 గ్రాముల బంగారు ఆభ రణాలు పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. కృపారావు పై గతంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్, ఒం గోలు 1వ పట్టణ, జె. పంగులూరు, కావలి, చిలకలూరిపేట పోలీస్ స్టేషన్లలో 20 కేసుల వరకు ఉన్నట్లు చెప్పారు. నిందితుడిని పట్టు కోవ డంలో చాకచక్యంగా వ్యవహరించిన నకరికల్లు ఎస్ఐ బాలకృష్ణ, కానిస్టేబుళు కె. శ్రీను,ఎస్.పార్థసారధి, డి.చెన్నకేశవులు చిత్రపల్లి పోలీస్ కానిస్టేబుల్ ఓ.శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసరావు, హెూంగార్డు సిహెచ్ కోటిరెడ్డి ని ఎస్పీ అభినందించారు.

పంచాయతి కార్యదర్శిని నిర్బంధించిన సర్పంచ్

- కొలకలూరు పంచాయతిలో తారస్థాయికి చేరిన విభేదాలు
- కార్యదర్శి ఫిర్యాదుతో సర్పంచ్ పై కేసు నమోదు

ప్రజాశక్తి-తెనాలి

మేజర్ గ్రామపంచాయతీ కొలకలూరు లో పాలనా పరమైన విభేదాలు తారస్థాయికి చేరాయి. చివరికి సెక్రెటరీని కార్యాలయంలో నిర్బంధించి వేధింపులకు గురి చేసేంతవరకు దారితీసాయి. పంచాయతీ కార్యాలయంలో

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

శనివారం రాత్రి చోటు చేసుకున్న పరిణామాలపై సెక్రటరీ ఎస్ కల్పన, పోలీసులు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. రెండు రోజుల క్రితం పంచాయతి బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో వివిధ రకాల బిల్లులకు సం బం ధించిన ప్రస్తావన వచ్చింది. ఈ నేపథ్యంలో వార్డు సభ్యులు తమకు తెలియకుండా ఎలాంటి బిల్లులు పెట్టొద్దంటూ సమావేశంలో అభ్యంతరం వ్యక్తం చేశారని కార్యదర్శి చెప్పారు. అయితే గ్రామ సర్పంచ్ శనివారం సాయంత్రం వేళ కార్యాలయానికి చేరుకుని ఏడాది క్రితం డయేరియా సమయంలో బిల్లులతో పాటు పెండింగ్ బిల్లులన్నీ పెట్టాలని కార్యదర్శి పై ఒత్తిడి చేశారు. క్రిస్మస్ పండుగ ఉన్న నేపథ్యంలో స్వీపర్స్ బిల్లుల వరకు పెట్టి మిగిలినవి మరుసటి పని దినంలో పరిశీలించి పెడతానని తాను బదులిచ్చానని, దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ బిల్లులన్నీ పెట్టేంత వరకు కార్యాలయం నుంచి బయటికి వెళ్లడానికి వీల్లేదంటూ తలుపులు మూసి ఆమె బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా నిర్బం ధించింది. ఓవైపు ఇంట్లో తన కుమారుడికి అస్వస్థతగా ఉన్నదని చెప్పినా వినిపించు కోకుండా నిర్బంధించిందని, వెంటనే విష యాన్ని ఎంపీడీవోకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న వార్డు సభ్యులు పంచా యతి కార్యాలయానికి చేరుకున్న తలుపులు తీయా ల్సిందిగా కోరినా సర్పంచ్ నిరాకరించారని, ఎట్టకేలకు ఎంపీటీసీ సభ్యులు ఫణికుమార్ కార్యాలయానికి చేరుకొని తలుపులు తీయాల్సిందిగా కోరడంతో గడియ తీసి ఆమె బయటకు వెళ్లిపోయినట్లు సెక్రటరీ కన్నీటిపర్యంత మయ్యారు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిహెచ్ వెంకటేశ్వర్లు కార్యా లయానికి చేరుకుని కార్యదర్శి ద్వారా విషయం తెలుసు కున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈలోగా అక్కడికి చేరుకున్న ఎంపీడీవో వి.ప్రతాపరెడ్డి, ఈవోపిఆర్డీ సుభాష్ చంద్రబోస్ పరిస్థితిని సమీక్షించారు. దీనిపై సర్పంచ్ వివ రణ కోరెందుకు ఫోన్‌లో ప్రయ త్నించగా ఆమె అందు బాటులో లేరు. కార్యదర్శి ఫిర్యాదుతో సర్పంచ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గతంలోనూ ఆరోపణలు

గ్రామపంచాయతిలో భారీ స్థాయిలో అవినీతి జరిగిం దంటూ గతంలో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు విచారించి, సర్పంచ్ చెక్ పవర్ ని కూడా రద్దు చేశారు. సర్పంచ్ కోర్టు నాశ్రయించడం ద్వారా తిరిగి ఆమెకు చెక్ పవర్ లభించింది.

జేఎన్టీయూ కాకినాడ ఖోఖో టీమ్‌కు తిరుమల విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

స్థానిక జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని తిరుమల ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువు తున్న ఈవూరి భవ్యసాయి జేఎన్టీ యూ కాకినాడ ఖో ఖో టీం కి ఎంపికయినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ శని వారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 3,4 తేదీలలో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూ అంతర్ కళాశాల పోటీలలో ప్రతిభ చాటి యూనివర్సిటీ టీమ్ కు ఎంపికైందన్నారు. ఈ టీం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు రాష్ట్రం తిరుచానూరు ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు జరుగు పోటీలలో పాల్గొం టుందని పేర్కొన్నారు. సౌత్ జోన్ పోటీలలో కూడా ప్రతిభ చాటి కళాశాలకు, తల్లి దండ్రులకు, పల్నాడు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. భవ్యసాయిని కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

డాక్యుమెంట్ పోయినది

నా పేరు కన్నా శ్రీనివాసరావు, నా ఊరి పేరు మహానాడు, తాడేపల్లె మండలం, గుంటూరు జిల్లా నా ఇంటి భూమి పత్రాలు పోయినవి. డాక్యుమెంట్ నంబర్ 6719/2011, Sarve no:151/2,151/3,151/4. నేను ఇల్లు మారుతున్న క్రమంలో ఇంటి భూమి పత్రాలు పోయినవి. ఎంత వెతికిననూ అవి దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కి కాల్ చేసి తెలుపగలరు.

6301342420

పొలం దస్తావేజులు పోయినవి

గుంటూరుజిల్లా, పెదనందిపాడు మండలం, అబ్బినేని గుంటపాలెం నివాసం మాకినేని పూర్ణ చంద్రరేఖ W/o బసవయ్య గారికి చెందిన డిటో మండలంలోని వరగాని గ్రామంలో సర్వే నెంబరు 37/2 నందు 1.68 సెంట్లు భూమికి సంబంధించిన 1766/1975 నెం. గల దస్తావేజులు కాకుమాను ద్విచక్రవాహనంపై వెళు చుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది ఫోన్‌కు తెలుపగలరు. నెం: **9948628300**

ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆస్తులను కాపాడండి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆట స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌కు ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘ పల్నాడు జిల్లా అధ్యక్షులు రాజు, మాచర్ల పట్టణ కార్యదర్శి చైతన్య, జ్యోతిష్‌కుమార్‌లు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని ఏకైక ప్రభుత్వ కాలేజి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అంది స్తుందన్నారు. కళాశాల ఆస్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఆస్తులు ఆన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపికైన ఉప్ప సాయికళ్యాణ్ కు సన్మానం

ప్రజాశక్తి-మాచర్ల

పల్నాడు జూనియర్ కాలేజిలో చదివిన విద్యార్థి ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తు పూర్వ విద్యార్థి ఉప్పు సాయి కళ్యాణ్‌ను కాలేజి యాజమాన్యం శని వారం ఘనంగా సన్మానించారు. కాలేజి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ పఠాన్ నాగూర్‌వలి మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు. పేద కుటుంబానికి చెందిన సాయికళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు రాణించాలన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, TENALI
O.S.551/2023

Between :

Bollimuntha Naga Malleswari ... వాది

and

Bollimuntha Venkateswarlu .... ప్రతివాది

To,
Bollimuntha Venkateswarlu, S/o late Nagaiah, Private Employee, and Cultivation R/o Kakarlamudi (V), Chadalawada Post, Vemuru Mandal.

పై నెంబరు దావాలో దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేయమని కోరుచూ వాది దావా దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక avoid చేసిన కారణమున శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.05-01-2024కు వాయిదా వేసినారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ ప్లీడరు గారు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 05-01-2024

తెనాలి.

ఇట్లు
షేక్ ఫిరోజ్‌బాషా,
పేట ప్రత్యూష
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్,
సెల్ నెం : **92930 52501**

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, TENALI
I.A. 1226/2023 IN O.S.551/2023

Between :

Bollimuntha Naga Malleswari

... పిటీషనర్/వాది

and

Bollimuntha Venkateswarlu

.... రెస్పాండెంటు/ప్రతివాది

To,
Bollimuntha Venkateswarlu, S/o late Nagaiah, Private Employee, and Cultivation R/o Kakarlamudi (V), Chadalawada Post, Vemuru Mandal.

పై నెంబరు దావాలో దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేయమని కోరుచూ పిటీషనరు / వాది పిటీషను దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక avoid చేసిన కారణమున శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.05-01-2024 కు వాయిదా వేసినారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ ప్లీడరు గారు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో దావా పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 05-01-2024

తెనాలి.

ఇట్లు
షేక్ ఫిరోజ్‌బాషా,
పేట ప్రత్యూష
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్,
సెల్ నెం : **92930 52501**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, SANGAREDDY DISTRICT
AT : SANGA REDDY
O.S. No. 65 of 2023

Between: -
Seri Sudhakar Reddy and others ... Plaintiffs

And

Smt. Seri Laxmamma and others ... Defendants

To,
D-13. Dr. Bandarupalli Hanumantha Rao S/o Venkata Subbaiah, aged about 73 Years. Occ Doctor, R/o: H.No.12-206, Chirala Road, ChilakaluriPet, Guntur District, Andhra Pradesh-522616.
D-16. Seshu Madhava Alla S/o. : Appa Rao Alla. aged about: 55 Years, Occ: Service. R/o. D.No.2-7, Nagulapadu Post, Pedanandipadu Mandal, Guntur District, Andhra Pradesh - 522235.

Take notice that, the above named Plaintiffs filed the above suit for partition and Separate possession against you and others, and suit is stands posted to 29-01-2024 for your appearance.

Therefore you are hereby informed to be present on 29-01-2024 at 10-30 a.m., before the above said Court either in person or through an Advocate, failing which the matter will be decided against you as per the Law.

(BY ORDER OF THE COURT)
M. NARSING RAO
Advocate
Cell : 9440017511

ప్రజాశక్తి
www.prajasakti.com

26 నుండి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

26 నుండి జరిగే మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రవి పిలుపునిచ్చారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు వెళ్తున్నారని చెప్పారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎంటిఎంసి విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులకు రూ. 21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇవ్వవలసిన యూనిఫామ్, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు ఇవ్వాలని కోరారు. కరోనాలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే, సమ్మె వల్ల జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి టి బాబు, యూనియన్ నాయకులు ఓ రామారావు, టి ఆదిలక్ష్మి, కె కోటేశ్వరి, ఎస్ దివ్య, ఎం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్‌భాషా

ఉద్యోగులకు బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాష కోరారు. శనివారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7 నెలలుగా జిపిఎఫ్ బకాయిలు, రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవులు, గత ఆరు నెలల నుండి మెడికల్ రియంబర్స్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆయా బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. బకాయిలు చెల్లించి, ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, కె.రవికుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌పురంలో ర్యాలీ చేస్తున్న అధికారులు, సచివాలయ సిబ్బంది

పంచాయతీల్లో ఆడుదాం ఆంధ్రా ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలపై గుంటూరు రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రజలు ఆడుదాం ఆంధ్రా క్రీడలలో పాల్గొని వినియోగించుకోవాలని ప్రచారం నిర్వహించారు. లాల్‌పురం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో గుంటూరు మండల ప్రత్యేకాధికారి ఎల్.వజ్రశ్రీ, ఎంపిడిఒ ఎస్.ఆదినారాయణరావు, పంచాయతీ విస్తరణ అధికారి కె.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిల్ చట్టం రద్దుకై ఉద్యమ కార్యాచరణ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేయాలని కోరతూ గుంటూరు బార్ అసోసియేషన్ ఈనెల 22 నుండి 29 వరకూ కోర్టు విధులను బహిష్కరించాలని తీర్మానం అనుసరించి ఉద్యమ కార్యాచరణ చేపట్టటానికి 13 మందితో శనివారం కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ తీర్మానం ప్రకారం చట్టంపై కరపత్రం తయారు చేసి, చట్టం వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు తెలియజేయాలని, 26వ తేదీన జిల్లా కర్టు మెయిన్ గేటు వద్ద రిలే దీక్షలు చేపట్టాలని, 27న ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేయాలని, ఉద్యమంలో భాగంగా గుంటూరు ఉమ్మడి జిల్లాలో ఉన్న అనుబంధ బార్ అసోసియేషన్లను సందర్శించి, వారిని కూడా ఉద్యమంలో పాల్గొనే విధంగా చేయటం, జనవరి 5న ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ చట్టంపై సమాజానికి కలిగే నష్టాన్ని తెలియజేస్తూ సెమినార్ నిర్వహించాలని నిర్ణయించారు. 29వ తేదీన సమావేశమై తదుపరి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. సమావేశంలో గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కెవికె.సురేష్, వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నీలం రామ్మోహనరావు, పి.రాజారావు, జె.నరసింహారావు, చిగురుపాటు రవింద్రబాబు, పాములు, సిద్దా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటం..

- 12వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె - వినూత్న నిరసనలు

గుంటూరులో ఒంటి కాలిపై నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ఒంటి కాలిపై నిలబడి, జగన్‌కు దండం పెడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెబుతూనే వేతనాలు పెంచటానికి ఇది సమయం కాదని చెప్పడం మోసగించడమేనన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఇచ్చిన హామీలపై పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వ గడువు ముగుస్తున్నా వేతనాలు పెంచకపోవటం అన్యాయమన్నారు. డిమాండ్లు నెరవేర్చకపోగా, ప్రజాస్వామ్య యుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం తెలంగాణ కంటే వెయ్యి అదనంగా వేతనం ఇవ్వాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, ఇతర డిమాడ్లు నెరవేర్చాలని కోరారు. అనంతరం మరణించిన అంగన్‌వాడీ హెల్పర్ రావిపాటి శాంతమ్మ కుటుంబానికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలని కోరుతూ సమ్మె శిబిరం వద్ద నుండి స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి, పీడీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ 2021 ఏప్రిల్‌లో రిటైర్ అయిన శాంతమ్మకు ఇంత వరకూ రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వలేదని, తక్షణమే చెల్లించాలని కోరారు. సమ్మె శిబిరానికి అంగన్‌వాడీ యూనియన్ నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా, నగర అధ్యక్షురాలు దివి వెంకాయమ్మ, సిఐటియు నగర పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండలో అంగన్వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మద్దతు తెలిపారు. టిడిపి సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. సమ్మెకు మండల యూటీఎఫ్ శాఖ మద్దతు తెలిపింది. సమ్మె సందర్భంగా స్థానిక గ్రంధాలయం సెంటర్లో అంగన్వాడీల రాస్తారోకో నుద్దేశించి సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజ్ ప్రసంగించారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురంలో సమ్మెకు అంబేద్కర్ ఆలోచన విధానం ట్రస్ట్ బాధ్యులు కె రామారావు, ప్రసాద్, సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ వలి మద్దతు తెలిపారు.

.ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ఒంటి కాలి మీద నిలబడి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో సమ్మె శిబిరంలో అంగన్వాడీలు సాష్టాంగ నమస్కారాలతో సమస్యలు పరిష్కరించాలని వినూత్నంగా నిరసన తెలిపారు. సమ్మెకు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ప్రజాఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, సిఐటియు నాయకులు ఎస్ఎస్ చంగయ్య, డివైఎఫ్ఐ నాయకులు గణేష్ మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మెశిబిరంలో వారు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం శిబిరంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి సెమి క్రిస్మస్ జరిపారు.

ప్రజాశక్తి- మేడికొండూరు : మేడికొండూరు అంగన్వాడీల సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు బొట్ల రామకృష్ణ, తదితరులు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదకాకాని : పెదకాకానిలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి సందర్శించి మద్దతు తెలిపి ప్రసంగించారు. ఎపిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి అరుణ, సిఐటియు నాయకులు ఎన్ శివాజి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించాలని తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మంగళగిరి విజయవాడ పాత జాతీయ రహదారిపై శనివారం వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ అంగన్‌వాడీల సమస్యల పట్ల తమకు అవగాహన లేదని చెప్పడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. కార్యక్రమంఓల సిఐటియు నాయకులు ఎ.శౌరిబర్తులం, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, కొట్టె కరుణాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

పునుగులు అమ్మి యూనియన్‌కు నగదు అందజేత

మెల్లెంపూడికి చెందిన పి.ఉమ మెల్లెంపూడి మూడో నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పని చేస్తుంది. మెల్లెంపూడి నుండి దీక్షా శిబిరం తాడేపల్లి వరకు చేరుకోవాలంటే రూ.40 ఛార్జీలు అవుతాయి. ఎస్‌టి కాలనీకి చెందిన ఉమ ఆర్థిక పరిస్థితులతో కష్టపడి రోడ్డు పక్కన పునుగుల, ఇడ్లీలు అమ్మి ఆటో ఛార్జీలు పెట్టుకుని అంగన్‌వాడీ శిబిరానికి చేరుకుని నిరసనలో పాల్గొంది. సుమారు 50 సంవత్సరాలు ఉన్న ఉమ అంగన్‌వాడీలపోరాటానికి తన వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే కాకుం డా అంగన్ వాడీల సమ్మె విజయ వంతం కావాలని కోరింది. ఆమె చూపిం చిన స్ఫూర్తికి అంగన్ వాడీలు కరతాల ధ్వనులతో తమ మద్దతు తెలియ జేశారు.

మంగళగిరిలో

తాడేపల్లిలో వంటావార్పు

తుళ్లూరులో

చేబ్రోలులో

దుగ్గిరాలలో

మేడికొండూరు

పెదకాకాని లో

ఫిరంగిపురంలో

పొన్నూరులో

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సత్తెనపల్లి తాలూకా సెంటర్లో ఏర్పాటుచేసిన సమ్మె శిబిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్, నాయకులు పి మహేష్; జడ రాజ్ కుమార్ మద్దతు తెలిపారు.

సత్తెనపల్లి సమ్మె శిబిరంలో సెమి క్రిస్మస్ వేడుకలు

ఈపూరులో

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీల సమ్మెకు పల్నాడు జిల్లా రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాలరావు, సిఐటియు అధ్యక్షులు కె హనుమంతు రెడ్డి మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మతాలకతీతంగా క్రోసూరు అంగన్వాడి దీక్షా శిబిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్యమంత్రి మనసు మార్చుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు

ప్రజాశక్తి అమరావతి

అమరావతిలో కృష్ణానదిలో దిగి సమస్యను పరిష్కరించాలని అంగన్వాడీలు నిరసన తెలిపారు. వీరికి సిఐటియు మండల కార్యదర్శి బి సూరిబాబు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల బంగ్లా సెంటర్‌లో అంగన్వాడీల సమ్మెకు రైతు సంఘం నాయకులు బి నాగేశ్వరరావు, ప్రాజెక్టు కార్యదర్శి డి శాంత మణి, సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు ప్రసంగించారు.

వినుకొండలో

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండలో సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ చేపడుతున్న నిరవధిక సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. రైతు సంఘం నాయకులు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ గోపాల్ రావు మాట్లాడారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అంగన్వాడీలను బలవంతంగా సమ్మె లోకి వెళ్ళేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చే సిందని నెల రోజులు ముందు నుంచే సమస్యల పట్ల అనేక రూపాయాల లో ప్రభుత్వనికి నిరసనలు ద్వారా తెలిపిన పట్టించుకోక పోవటంతో దీక్షలకు వెళ్లాల్సి వచ్చిందని పల్నాడు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి సిలార్ అన్నారు. స్థానిక నరసరావుపేట సెంటర్లో శనివారం నాడు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 12వ రోజున జరుగుతున్న నిరవధిక రిలే నిరాహారల దీక్ష శిబిరాన్ని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు జి సావిత్రి సంఘ గౌరవ అధ్యక్షులు పేరు బోయిన వెంకటేశ్వర్లు ప్రారంభిస్తూ ప్రారంభ ఉపన్యాసం చేశారు. 30 మంది చిలకలూరిపేట పట్టణ,రూరల్, నాదెండ్ల మండలాలలోని అంగన్వాడీలు, వర్కర్లు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్ష శిభిరానికి వచ్చి తమ పూర్తి మద్దతు ఇచ్చిన వారిలో రాష్ట్ర టిడిపి ప్రధాన కార్య దర్శి జరిన సుల్తానా టిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు వనిత భాయి, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం., లోక్‌సత్తా రాష్ట్ర కమిటీ సభ్యులు భానుప్రసాద్, ఎలక్ట్రిసిటీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎంరాధాకృష్ణ మద్దతును ప్రకటించారు. ఆనంతరం సాయంత్రం 4 గంటల వరకు దీక్ష చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ పెరుబోయిన వెంక టేశ్వర్లు, అంగన్వాడీవర్కర్లు అండ్ హెల్పర్లు సంఘం అధ్యక్షురాలు జి.సావిత్రి,తదితరులు నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

క్రోసూరులో

పిడుగురాళ్లలో దీక్షలు ప్రారంభిస్తున్న యూనియన్ నాయకురాలు

చిలకలూరిపేటలో నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేస్తున్న సావిత్రి

ప్రజాశక్తి - మాచర్ల : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జాప్యం చేయటం సరికాదని ఎపిటిఎఫ్ నాయకులు రామక్రిష్ణారావు అన్నారు. పట్టణంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మే శిబిరాన్ని శనివారం ఎపిటిఎఫ్ నాయకులు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కాకర్ల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా బాలోత్సవం భళా

ప్రారంభించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక పల్నాడు రోడ్డులోని పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాల ఆడిటోరియం మరియు క్రీడా ప్రాంగణంలో శనివారం జరిగిన వ్యాసరచన, లఘు నాటికలు, శాస్త్రీయ నత్యం, దేశ భక్తి పాటలు, కోలాటం, సైన్స్ ప్రయోగాలు, కథా రచన తదితర పోటీలు అట్టహాసంగా ముగిశాయి. ఈ పోటీలను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగ జిల్లా స్థాయి అంతర పాఠశాల సాంస్కతిక పోటీలలో భాగంగా జిల్లావ్యాప్తంగా 150 కి పైగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాల బాలికలు 4000 మందికి పైగా హాజరై ఆయా పోటీలలో పాల్గొన్నారు. క్రీడా ప్రాంగణం ఆడిటోరియం పిల్లల పండుగ కార్యక్రమాల నేపథ్యంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బాలోత్సవం కార్యక్రమం పిల్లల్లో ప్రతిభను వెలికి తీసేందుకు బాలోత్సవం కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో చిన్నారులు కంప్యూటర్ టీవీ ,సెల్ ఫోన్ల పట్ల ఆకర్షితులై పిల్లల్లో ఆటపాటలు విజ్ఞానదాయక కార్యక్రమాలు కనుమరుగై యాంత్రికంగా తయారవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కులు ర్యాంకులే కాకుండా సాంస్కతిక కార్యక్రమాలలో కూడా పిల్లల భాగస్వాములు కావాలని అప్పుడే వారిలో మానసిక పరిపక్వత వస్తుందన్నారు. బాలోత్సవ కార్యక్రమాలను విస్తరింప చేసేందుకు చిన్నారులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో ఎంతో కష్టమైనప్పటికీ వేల మంది విద్యార్థులను తల్లిదండ్రులను సమీకరించి బాలోత్సవం పిల్లల పండుగను విజయవంతం చేయడం పట్ల పల్నాడు బాలోత్సవ కమిటీకి అభినందనలు తెలిపారు. పిల్లల మానసిక వికాసానికి తోడ్పడుతున్న బాలోత్సవ కార్యక్రమాలను ఉద్యమ తరహాలో విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. మారిన విద్యా పరిస్థితుల్లో పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోతున్నారని గతంలో పాఠశాల విద్యలో బొమ్మల తయారీ, చిత్రలేఖనం తదితర అంశాలతో కూడిన విద్యా విధానం ఉండేదని ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులకు ఆసక్తి కలిగించే అంశాలేమి ఉండడం లేదని ఆయన పేర్కొన్నారు. ఆయా పోటీలకు హాజరైన బాల బాలికలతో కలసి ఫోటోలు దిగి ఎమ్మెల్సీ లక్ష్మణరావు తనదైన శైలిలో ఉత్సాహం నింపారు. కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ బాల బాలికల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెతికి తీసేందుకు బాలోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని బాల బాలికల్లో తప్పనిసరిగా ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని వారిని తగిన విధంగా ప్రోత్సహిస్తే ప్రతిభావంతులు అవుతారన్నారు.బాల బాలికల్లో దేశభక్తిని పెంపొందించేలా పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగలు అట్టహాసంగా జరిగాయని మొదటి రోజు 20 రకాల పోటీలు నిర్వహించామన్నారు. బాల బాలికల జీవితంలో ఈ కార్యక్రమం మరుపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని విదేశీ పాశ్చాత్య సంస్కతి వ్యాప్తి చెందిన నేటి ఆధునిక యుగంలో బాల్యంలోనే అభ్యుదయ విలువలకు బాటలు వేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం ఇటువంటి బాలల పండుగకు ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. చెడు సంస్కతికి వ్యతిరేకంగా మంచి సంస్కతిని ప్రోత్సహిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో కోలాటం, జానపద నత్యం, లఘు చిత్రాల పోటీలకు విశేష ఆదరణ లభించింది. గ్రామీణ ప్రాంత వాతావరణంతో కూడిన పాటలు లంబాడి జానపద నత్యం, దేశభక్తి భావంతో ఉన్న పాటలు, జానపద గీతాలను బాల బాలికలు చక్కగా ప్రదర్శించారని కొనియాడారు.సకల కళల ప్రదర్శనకు వేదికగా పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగ వేదికగా నిలిచిందని పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్ పేర్కొన్నారు. నాటికలు దేశభక్తిని ప్రేరేపించే అంశాలు కుటుంబ వ్యవస్థను విచ్చినం చేస్తున్న పాశ్చాతం నాగరికత ప్రభావాలకు భిన్నంగా నేటి తరానికి అవసరమైన అభ్యుదయ అంశాలతో కూడిన లఘు నాటికల ప్రదర్శన నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఏకపాత్రాభినయం కోలాటం నత్యాలు అభ్యుదయ పాటలు విచిత్ర వేషధారణ శాస్త్రీయ నత్యం వంటి పోటీలు ప్రపంచ మరియు భారతదేశ మ్యాప్ లో ఆయా ప్రాంతాలను నమోదు చేయటం, వ్యాసరచన పోటీలు అట్టహాసంగా సాగాయి. రెండవ రోజున ఆదివారం కూడా 16 కు పైగా వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తామని బాలోత్సవాల కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిల్లల పండుగ పోటీలకు హాజరైన బాల బాలికలకు తల్లిదండ్రులకు కమిటీ ఆధ్వర్యంలో మంచినీరు భోజన వసతి వంటి ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు. కార్యక్రమంలో బాలోత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్సార్ కె ప్రసాద్, సభ్యులు షేక్ మహమ్మద్ గౌస్, షేక్ మస్తాన్ వలి, బండి రాము,ఎం సాంబశివరావు, జి శ్రీనివాసరావు,కె. శ్రీనివాసరావు, పద్మావతి, ఏ భాగేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు. ఆయా పోటీలలో ప్రతిభ చాటిన చిన్నారులకు పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రశంసా పత్రాన్ని మెమొంటోలను మెడల్స్ ను ప్రధానం చేశారు.

విద్యార్థులతో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

విద్యార్థుల చిత్రాలను పరిశీలిస్తున్న గుంటూరు విజయకుమార్

చావపాడు సర్పంచ్ ఆనందరావు మృతి

ప్రజాశక్తి-అమరావతి

మండలపరిధి చావపాడు గ్రామం పంచాయతీ గా ఏర్పడి మొట్ట మొదటిసారిగా ఆ గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైన చిల్కా ఆనందరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మతి చెందారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి చేత మంచి అనే వ్యక్తి ఆనందరావు మతి గ్రామస్తులకు తీరనిలోటని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఈడుపుగంటి కరుణకుమారి నివాళులర్పించారు.

ప్రభుత్వాసుపత్రికి వీల్ చైర్ అందజేత

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు గ్రామానికి చెందిన కత్తెర పరమేశు తన తల్లి సాయమ్మ జ్ఞాపకార్థం ఈపూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం కు రోగుల సౌకర్యార్థం వీల్ చైర్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ వై లక్ష్మి కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు బి కాంతారావు,టి కమలాకర్, ఫార్మసిస్ట్ రామారావు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణి

ప్రజాశక్తి-నాదెండ్ల

నాదెండ్ల మండలం గణపవరం లోనిచౌటు పాలెంలో ఉన్న బైబిల్ ఫెయిత్ లూధరన్ చర్చిలో , స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు, వద్ధ మహిళలకు చీరలు పంపిణీ జరిగింది. తొలుత చర్చి పాస్టర్ రెవరెండ్ జి. పీటర్ ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాదెండ్ల మండల తహసీల్దార్ ఎన్. నాగ మల్లీశ్వరావు మాట్లాడారు.

పరివర్తన ఆశ్రమం పాఠశాలలో మిఠాయిలు పంపిణీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పరివర్తన ఆశ్రమం పాఠ శాలలో బదిర విద్యార్థులకు శనివారం మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వై.స్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు ,క్రిస్టమస్ పండుగ ను పురస్కరించుకుని నలంద గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఫౌం డర్ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవ లప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆరిమండ వరప్రసాద్ రెడ్డి, కళాశాల ఫౌండర్ సెక్రెటరీ డాక్టర్ ఆరి మండ విజయ శారదారెడ్డి సౌజ న్యం తో కళాశాలలో సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు. పరివర్తన బదిరుల ఆశ్రమం పాఠశాలలో మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుగంధర్రెడ్డి, షరీఫ్ , శ్రీని వాసరెడ్డి పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు తురక అమర్నాథ్ డిమాండ్ చేశారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ నవంబర్ 22 న తిరుపతి నుండి విజయవాడ వరకు తురక అమర్నాథ్ ఆద్వర్యంలో 25 మంది పాదయాత్ర చేపట్టారు.

పెండింగ్ వేతనాలు ఇచ్చే వరకూ ముట్టడి

ప్రజాశక్తి-క్రోసూరు

క్రోసూరు గ్రామపంచాయతిలో పనిచేస్తున్న పంచాయతి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి రవిబాబు డిమాండ్ చేశారు. వేతనాల కోసం పంచాయతి కార్మికుల ఆందోళనలో భాగంగా శనివార ం ఉదయం పంచాయతి కార్యాలయాన్ని ముట్ట డించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ 8 నెలలుగా పంచాయతి కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా నిం ర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. నెలల తరబడి పని చేసిన కార్మికులు వేతనాలు ఇవ్వకపోతే ఏ విధంగా కుటుంబాలు పోషించుకుంటారని ఆయన విమర్శించారు.

పంచాయతి కార్మికులకు పెండింగ్ వేత నాలు ఇచ్చేవరకు ముట్టడి కార్యక్రమం కొనసాగు తుందని హెచ్చరించారు. ముట్టడి చేస్తున్న పంచాయతి కార్మికుల వద్దకు వచ్చిన పంచాయతి కార్యదర్శి పంతులు నాయక్ రెండు నెలల వేతనాలు ఇవ్వటం జరుగుతుందని చెప్పడంతో ఆందోళన విరమించారు. పంచాయతి కార్మికులు చిలకా రమేష్, చిలక నాగేశ్వరరావు, చిలకా గంగయ్య, చారమ్మ, సారమ్మ,మేరమ్మ, కోటమ్మ, వెంకటరమణ, నాగేంద్రమ్మ, గురవయ్య, శేషమ్మ ,దీకోండ మురళి ములుగురి శీను, దుర్గా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినికి పాము కాటు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ప్రజాశక్తి-నకరికల్లు

కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థినికి పాము కాటేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థునులు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లు గ్రామానికి చెందిన సయ్యద్ సమీరా కస్తూర్బా గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఈ నెల 19వ తేదీన సాయంత్రం సమయంలో దుస్తులు ఆరేసుకోవడానికి స్కూలు వెనక ఖాళీ భాగంలో వెళ్ళగా పాము కాటేసింది. గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు వెంటనే హుటాహుటిన గ్రామంలోని ఆర్ఎంపీ దగ్గరికి తీసుకువెళ్లి ప్రధమ చికిత్స చేయించారు. వెంటనే బాలికను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం సమీర రెండు రోజులుగా మందులు వాడుతున్నది.

విద్యార్థిని సయ్యద్ సమీరా

అయితే,శనివారం మధ్యాహ్నం సమయంలో బాలిక నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవడంతో తల్లిదండ్రులు మరల నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లారు. కస్తూర్బా గురుకుల పాఠశాలలో బాలికలు దుస్తులు ఆరేసుకునే ఖాళీ స్థలంలో లైట్లు కూడా లేవని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.

విద్యా సంస్థల్లో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణం నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు జీసస్, మేరీ మాత, శాంతా క్లాస్, గొర్రెల కాపరి వంటి వివిధ వేషధారణలతో చూపరులను అలరించారు. చివరిగా ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుభా విక్టోరియా పాల్గొన్నారు.

సత్యసాయి విద్యావిహార్‌లో..

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎస్కేబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మీకుమారి జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కేలం ఆదినారాయణ హాజరయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కేకును ముఖ్య అతిథులు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్క శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్ పాఠశాల ప్రిన్సిపల్ వై.రమాదేవి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాయితి శనగవిత్తనాలు పక్కదారి!

ప్రజాశక్తి-నకరికల్లు

రాష్ట్ర ప్రభుత్వం మిచాంగ్ తుఫాన్ తో నష్ట పోయిన రైతులకు రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేసి వారిని ఆదుకోవాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని మండలంలోని కొంతమంది సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ తన ఇష్టానుసారంగా వ్యవహరించి విత్తనాలను పక్కదారి పట్టించి అమ్ముకున్న సంఘటన చల్లగుండ్ల లో చోటుచేసుకుంది. రైతు భరోసా కేంద్రానికి 225 క్వింటాళ్ల శనగలను 80 శాతం రాయితీపై పంపిణీ చేయడానికి అందుబాటులో ఉంచితే అగ్రికల్చర్ అసిస్టెంట్ సుమారు 20 క్వింటాళ్ళను,క్వింటా వెయ్యి రూపాయలకు అమ్ముకున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల నుంచి రైతు భరోసా కేంద్రం తలుపులు కూడా తీయడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. గతంలో

మూసి ఉన్న చల్లగుండ్ల రైతు భరోసా కేంద్రం

కూడా పంట నష్ట పరిహార జాబితాలో అర్హుల పేర్లు నమోదు చేయలేదని కొంతమంది రైతులు తెలుపుతున్నారు. కుంకులగుంట -1 సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ పై గ్రామానికి చెందిన రైతు దాడి చేసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. దీనిపై రైతులను వివరాలు అడుగగా రాయితీపై ప్రభుత్వం అందజేస్తున్న శనగ విత్తనాల కు కిలో పై 2 రూపాయలు అధిక ధర వసూలు చేస్తున్నారని తెలిపారు.మండల వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తీసుకుని వెళితే తాను రెండు రోజులుగా సెలవులో ఉన్నానని ,ఫిర్యాదులు అందలేదని చెప్పారు.

సర్వే రాళ్ళు వేసేందుకు రైతులు సహకరించాలి

నరసరావుపేట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి

ప్రజాశక్తి-రొంపిచర్ల

పొలాల్లో సర్వే రాళ్ల వేసేందుకు రైతులు సహకరించాలని నరసరావుపేట ఆర్డీవో ఎం. శేషిరెడ్డి అన్నారు.మెగా స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో విప్పర్ల గ్రామంలో సర్వే రాళ్ల వేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వారు జరిపిన రీసర్వే ప్రకారము రైతులకు చెందిన పొలాల్లో వచ్చిన విస్తీర్ణము ప్రకారం సర్వే రాళ్ల వేయటం జరుగుతుందని అన్నారు. పొలాల్లో సర్వే రాళ్ళ వేస్తున్న సర్వే, రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. అనంతరం ఆ గ్రామంలో 200 సర్వే రాళ్ళ వేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

ప్రజాశక్తి-యడ్లపాడు

ఈ నెల 24 న స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రంలో రెగ్యులర్ షుగర్, బిపిలను పరీక్షించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. గ్రామ అభివృద్ధి కమిటి, లింగారావు పాలెం విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరం నిర్వాహకులుగా సీనియర్ డాక్టర్ లింగమల్ల మోహన్ భాస్కర్ వ్యవహరిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. రెండు నెల లకు సరిపడా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్ పోటీలకు ఎఎంజి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పట్టణంలోని ఏఎంజి సంస్థకు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థి పిడుగురాళ్ల సాంబశివరావు జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కపాదనం శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సాంబశివ రావు ఇటీవల నరసరావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని అండర్ 19 విభాగంలో పోల్ వాల్ట్ ఈవెంట్ లో రజిత పతకాన్ని సాధించారని తెలిపారు. ఈనెల 26 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని చంద్రపూర్ లో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో సాంబశివరావు ఆడనున్నాడన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి సాంబశివరావును ఎఎం జి డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటే మహంతి, బోర్డు సభ్యులు సాంబయ్య, మోజస్, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కోటేశ్వరరావు,పీఈటీలు రాజు , రాజేష్ తదితరులు అభినందించన వారిలో ఉన్నారు.

లైసెన్సులు లేకుంటే క్రిమినల్ కేసులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

లైసెన్సులు లేకుండా కొందరు అక్రమంగా కల్లు గీస్తున్నట్లు వారిపై క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొవిషన్ అధికారి వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు రాబడిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కల్లుగీత కార్మికులను తీసుకువచ్చి అక్రమంగా లైసెన్సు లేకుండా స్థానిక కల్లు సొసైటీలు అక్రమ కల్లు గీస్తున్నట్లు కల్తీ కళ్ళు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజారోగ్య దష్ట్యా కల్తీ కళ్ళు అమ్మకాలు జరిపిన వారు పై ఎన్ డి పి ఎస్ చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 24 డిసెంబర్ 2023

శంకుతీర్థం కోసం సందర్శకుల ఇక్కట్లు

ఆలయానికి వెళుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-మంగళగిరి
ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శంఖుతీర్థం సందర్శకులు పోటెత్తారు. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి సాయంత్రం ఐదు గం టల వరకు శంకుతీర్థం ఇచ్చారు. అయితే,పోలీస్ అధికారుల, రెవెన్యూ అధికారుల, దేవస్థాన అధికారుల సంబంధించిన బంధు మిత్రులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో సామాన్య యాత్రికులు గంటలు తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వచ్చింది. శంకుతీర్థం తీసుకున్న వారిలో రాష్ట్ర మంత్రి సిహెచ్ వేణు గోపాలకృష్ణ, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కలెక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి ఉన్నారు.

డాక్టర్ అయినాలకు 'అశ్వం' పురస్కారం

మల్లేశ్వరరావును సత్కరిస్తున్న సుబ్బరాజు నాటక పరిషత్ బృందం

ప్రజాశక్తి-తెనాలి
పట్టణానికి చెందిన కవి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డాక్టర్ అయినాల మల్లేశ్వర రావు అశ్వం పురస్కారాన్ని అందుకున్నారు. తిరుపతికి చెందిన సుబ్బరాజు నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 22 వరకు జాతీయస్థాయి నాటిక పద్య నాటిక, శాస్త్రీయ నృత్య, భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకలలో ఈ పురస్కారం తనకు ఇచ్చినట్లు శనివారం మల్లేశ్వర రావు వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు సాహితీ ప్రియులు ఆయనన అభినందించారు.

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పి.శ్రీనివాసరావు,ఎన్.అబద్దయ్య

చిర్రావూరులో టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
ఎం టి ఎం సీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం గ్రామ పార్టీ కార్యాలయాన్నిశుక్రవారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి నందం అబద్దయ్య, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి పోతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, చిరావూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు సంయుక్త సహకారంతో ఆదివారం సాయంత్రం చిరు వ్యాపారులకు 5 బడ్డీ కొట్లు, 5 టిఫిన్ బండ్లు 2 మూడు చక్రాల రిక్షా బండ్లు1 తోపుడు బండి ఉచితంగా లబ్ధిదారులకుఅందచేశారు.ఈ సందర్భంగా నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు,అమరా సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, తాడేపల్లి మండల మాజీ జెడ్పిటిసి దండమూడి శైలజ రాణి తదితరులు పాల్గొన్నారు.

ఈబి ఆసుపత్రిలో అన్నదానం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్
పొన్నూరు పట్టణంలోని రక్షణసైన్యం ఇవాంజిలిన్ బూత హస్పిటల్‌లో ఎడి కె.కనకరత్నం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఫైర్ ఆఫీసర్ ప్రసాద్‌రావును ఆహ్వానించారు. 120 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కనకరత్నం మాట్లాడారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ కె.రాజశ్రీ, సిహెచ్ మాణిక్యరావు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత

పొన్నెకల్లులోని పాఠశాలలో విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుచరిత

ప్రజాశక్తి-తాడికొండ
రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకతోటి సుచరిత అన్నారు శనివారం తాడికొండలోని జీవీకే బాలికల పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెగా యోగా కొనసాగింది. ఈ సందర్భంగా సుచరిత మాటాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అబివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి క్రీడా మైదానాలు ఉన్నాయని కొనియాడారు. అనంతరం పొన్నెకల్లు జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులు పంపిణి చేశారు. విద్యారంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా నేడు ముందంజలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ ఫణీంద్రబాబు,ఎండిఓ దీప్తి,ఎంఈఓ తెనాలి ఇందిర పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, బి.పున్నారావు, సర్పంచులు మేరెమ్మ, సరోజినీ, రాజకుమారి పాల్గొన్నారు.

కెఎల్ యులో సిల్వర్ జూబిలీ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేసి రజతోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న డాక్టర్ కె.సుబ్బారావు, పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
ఇరవై ఐదేళ్ల క్రితం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారంతా ఆయా ప్రాంతాల్లో రక రకాల ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. శనివారం వారంతా కె ఎల్ యు లోని న్యూ సెమినార్ హాలులో జరిగిన సిల్వర్ జూబిలీ వేడుకలకు హాజరయి తమ బాల్య స్నేహితులను కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. 1994-1998 విద్యా సంవత్సరంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం వర్శిటీ ప్రాంగణంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిది వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ మాట్లాడుతూ కెఎల్‌యు పూర్వ విద్యార్దులందరూ దేశ విదేశాల్లో మంచి మంచి స్థాయిల్లో స్థిరపడి ఉండడం తమకు ఎంతో గర్వకారణమని అన్నారు. 1994-1998 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్ది శివకుమార్ మాట్లాడుతూ తాము చదువుకున్న రోజుల్లో మొబైల్ ఫోన్ లు లేవని అన్నారు. దాంతో తామంతా కలిసి మెలిసి ఒకరితో ఒకరు సరదాగా మాట్లాడుకుంటూ, కాలక్షేపం చేసేవారమని తెలిపారు. మొబైల్ ఫోన్ కారణంగా నేటి యువత, విద్యార్దులు ఒకరితో ఒకరు ఆత్మీయంగా మాట్లాడుకోవడం తగ్గిపోయిందన్నారు. వేడుకకు హాజరైన పూర్వ విద్యార్థులు ఆ పాత మధురాలను గుర్తుకు తెచ్చుకున్నారు.
కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్స లర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎఫ్ ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, పూర్వ విద్యార్దుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.కావ్య పాల్గొన్నారు.

వివిఐటి వార్షికోత్సవ వేడుకలు

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ విద్యాసాగర్

ప్రజాశక్తి-తెనాలి
విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రమశిక్షణకు చిరనామా వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల అని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ చెప్పారు. కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలను వివిఐటి ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉన్న విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తాము కళాశాలలో గడిపిన విధానం, తదుపరి మెరుగైన ఉపాధి పొందటానికి అధ్యాపకులు ఇచ్చిన ప్రోత్సాహం గురించి విద్యార్థులతో పంచుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా చైర్మన్ విద్యాసాగర్ తో పాటు వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మల్లికార్జున రెడ్డి 2022-23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందించి సత్కరించారు. అకడమిక్ టాపర్స్ తో పాటు విద్యాయేతర అంశాలలో సత్తా చాటిన సిఎస్‌ఈ విభాగం రోలింగ్ షీల్డ్ ను దక్కించుకుంది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 'సంపూర్ణ క్రమశిక్షణ సంపూర్ణ విద్య' నినాదంతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసినట్లు చెప్పారు. యువజనోత్సవాలు, వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావడం విద్యార్థుల ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఆర్థిక క్రమశిక్షణ పై ప్రదర్శించిన వెంకన్న కాపురం నాటిక విశేషంగా ఆకట్టుకుంది. కళాశాల ఎన్సిసి విద్యార్థులు దేశభక్తి గీతాలతో కూడిన ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్ కుమార స్వామి పాల్గొన్నారు.

పోలకంపాడులో దేవి చికెన్ సెంటర్

ప్రజాశక్తి-తాడేపల్లి
పోలకంపాడులోని మూడు బొమ్మల సెంటర్‌లో మంగళవారం నుంచి నూతనంగా దేవి చికెన్, మటన్ సెంటర్‌ను ప్రారంబి స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కిలో చికెన్ కొనుగోలు చేస్తే ఆయిల్ ప్యాకెట్ ఉచితంగా అందజేస్తామని, అర కిలో కొన్న వారికి మూడు గుడ్లు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

సందర్శకుల కోసం వైద్య సేవలు

ప్రజాశక్తి-మంగళగిరి
శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవ స్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, శంఖుతీర్థానికి వచ్చిన సం దర్శకుల కోసం ఇందిరానగర్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం వైద్య సేవలు అం దించారు. మెడికల్ క్యాంపును వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జి గంజి చిరంజీవి, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి సందర్శించారు.

యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి -మంగళగిరి
మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పరిష్కరించుకొని శనివారం భగీరథ ట్రస్ట్, గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పులిహెూర, కేసరి, దద్యోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి , సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నాయకులు జె. ఏడుకొండలు, కె.శివ సత్యనారాయణ, కె.శ్రీను, జి.అచ్యుయ్య, కలవకొల్లు గోపి బాబు, ఎన్.మహేష్, జి.రాజారావు, కె.విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ, ప్రసాదం పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి
ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి శంకు తీర్థం,దర్శనమునకు వచ్చి న సందర్శకులకు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ , బీసీ సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కే స్వాతి, బీసీ సంక్షేమ సంఘం నాయ కులు టి.కిరణ్, ఎ.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు, నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి -మంగళగిరి
స్థానిక కొమ్మారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో క్రిస్టమస్‌ను పుర స్కరించుకుని శనివారం చర్మ కారులకు, కాటికాపర్లకు పాత బస్టాండ్ సెంటర్లో నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ బి .శివా రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎం.గోవర్ధన్ రావు, సేవాసమితి ప్రతినిధులు సైదులు, శేఖర్, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపల్ అజయ్ కుమార్, యేసు రత్నం

ఆపిల్ హై స్కూల్‌లో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి - మేడికొండూరు
మండలంలోని పేరేచర్ల యాపిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివార సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమాన్ని ఉద్దే శించి ప్రిన్సిపల్ మోరపాకుల అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆపిల్ స్కూల్ ఏవో శాంతి, బ్రదర్ ఏసురత్నం పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- పెదకాకాని రూరల్
మండల కేంద్రమైన పెదకాకానిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం భవాని మహిళా ట్రస్టు చైర్మన్ పి.పద్మ ఆధ్వర్యంలో పేదలకు,వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. భవాని మహిళా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ చదరంగం పోటీలకు చలపతి విద్యార్థినులు

బిహెచ్ ఎస్ ఎన్ సుధీష్ణ

బి సాయితేజ

కె స్వప్నమాధురి

ప్రజాశక్తి-గుంటూరు

చెన్నైలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లా యూనివర్సిటీలో ఈనెల 26 నుండి 29వ తేదీ వరకూ జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీలకు చలపతి ఫార్మసీ కాలేజి విద్యార్థినులు ముగ్గురు ఎంపికైనట్లు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు తెలిపారు. పోటీలకు ఎంపికైన బి.సుదీష్ట, కె.స్వప్న మాధురి, బి.సాయితేజను ప్రిన్సిపాల్ అభినందించారు. సౌత్‌జోన్ స్థాయిలో పోటీల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జట్టు మేనేజర్‌గా పి.భాను ప్రకాష్‌ను ఏఎన్‌యు నియమించింది.

రహదారి భద్రతపై విజ్ఞాన్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

యువతలో మార్పు ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని తెనాలి డివిజన్ ఆర్టీవో కే.ప్రసాద్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం 'రహదారి భద్రత-జీవితానికే రక్ష' అనే అంశంపై విద్యార్థులకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో చని పోయేవారిలో ఎక్కవ మంది యువతే ఉన్నారని, ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు గుండెకోత మిగుల్చుతున్నారని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పదేపదే అవగాహన కల్పిస్తున్నా యువత పెడచెవిన పెడుతున్నారన్నారు. వివిధ రకాల డిజైన్ల వాహనాలను చూసి కూడా ప్రభావితం అవుతున్నారని అన్నారు. తెనాలి డివిజన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వర్సిటీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆర్‌టిఒ ప్రసాద్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులు పరిశ్రమల స్థాపనకు అడుగులు వేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థి దశ నుండే అంకుర పరిశ్రమల స్థాపన దిశగా విద్యార్థులు ఆలోచన చేయాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో 'ప్రాసెస్ ఆఫ్ ఇన్నో వేషన్ డెవలప్‌మెంట్'పై సెమినార్ నిర్వహించారు. మెల్‌ట్రానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ సిఇఒ వి.ఎస్. ఎన్. లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అంకుర పరిశ్రమల స్థాపనలో వివిధ దశలు, సత్ఫలితాల చేరువకు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. దేశానికి వెన్నెముక అయిన రైతుకు అధిక దిగుబడి, లాభాలు కల్పించేందుకు విద్యార్థులు నూతన టెక్నాలజీని ఆవిష్కరించి, తమ మేధాశక్తిని స్వదేశానికి పరిమితం చేయాలని అన్నారు. రైతు శ్రేయస్సుకు నిరంతర పరిశోధనలు చేసి, అంకుర పరిశ్రమలు స్థాపించి, దేశ ప్రధాని మన్ననలు అందుకున్న లోకేష్ తమ కళాశాలకు విచ్చి విద్యార్థులకు సందేశం ఇవ్వటం ఆనంద దాయకం అని కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు సత్కరించారు.

లోకేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

పలు పాఠశాలల్లో సెమీక్రిస్మస్

ఏసిఎంఇ స్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు : పొత్తూరు సమీప ంలోని ఏసిఎంఇ పాఠశాలలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి.యం హాజరై క్రిస్మస్ సందేశాన్ని అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దీప్తి నందమూరి, సౌగంధ్ కృష్ణ నందమూరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి.

కెఎల్‌పి స్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమ ంలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకల ద్వారా మానవత్వపు విలువలు వికస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ వై.రధినీ చౌదరి విద్యార్థులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన శాంతాక్రజ్ వేషధారణ, ఆలపించిన గేయాలు, నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శ్రీపూజిత స్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక పట్టాభి పురంలోని శ్రీపూజిత స్కూల్లో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు, క్రీస్తు జననం గురించి నాటిక ప్రదర్శించారు. ఏసుక్రీస్తు గీతాలు ఆలపించారు. జింగిల్ బెల్స్, శాంతాక్లాజ్ రాక, బహుమతుల ప్రదానం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి ప్రసంగించి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పంచాయతీల్లో డిజిటల్ సేవలు

- **ఆన్‌లైన్ ద్వారానే ఇకపై పన్ను చెల్లింపులు**
- **సాంకేతిక సమస్యలతో సెక్రెటరీలకు ఇక్కట్లు**

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ పంచాయతీల్లో పన్ను వసూళ్లకు అన్‌లైన్ విధానం తీసుకొచ్చారు. ఇప్పటికే దాదాపుగా అన్ని పంచాయతీల్లో నూతన విధానంలో చెల్లింపులు ప్రారంభం అయ్యాయి. దాదాపు 97 శాతం పంచాయతీల్లో అమల్లోకి వచ్చింది. ఈ ఏడాది ఆగస్టు నుండే క్యాష్‌లెస్ పేమెంట్ విధానం తీసుకొచ్చినా గత నెల నుండే పూర్తి స్థాయిలో ప్రారంభం అయ్యింది. ఇప్పటి దాకా పన్ను చెల్లింపు దారులు నగదు రూపంలో పంచాయతీలకు పన్నులు చెల్లించారు. ఇక నుండి ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకుగాను ప్రతి పంచాయతీకి పిఒఎస్ మిషన్, క్యూర్ కోడ్ అందజేశారు. జిల్లాలో 257 పంచాయతీలు ఉన్నాయి.సాంకేతిక సమస్యలతో 9 పంచాయతీలు మినహా మిగిలిన అన్నింట్లో ఆన్‌లైన్ పేమెంట్లు ప్రారంభం అయ్యాయి. సమస్యలు పరిష్కరించి అన్నింట్లో ప్రారంభించేలా చర్యలు అధికారులు తీసుకుంటున్నారు. 3వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు పిఒఎస్ మిషన్లు, 3వేల కంటే తక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు క్యూర్ కోడ్‌లు అందచేశారు. పంచాయతీ సిబ్బంది పన్ను చెల్లింపుదారులు ఇంటికి వెళ్లినప్పుడు వారి ఫోన్‌పే గానీ, గూగుల్‌పే నుండి గానీ, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసే అవకాశం ఉంటుంది. ఈ విధంగా చెల్లించిన పన్ను నగదు నేరుగా పంచాయతీల్లో ఖాతాల్లో జమ అవుతాయి.

సాంకేతిక సమస్యలతో ఇక్కట్లు..

గతంలో వసూలు అయిన పన్నులు దారి మళ్లించటం, కొన్ని చోట్ల దుర్వినియోగం చేయటం వంటి ఘటనలు ఉన్నాయి. నూతన విధానంలో అందుకు అవకాశం లేదని అధికారులు ఉంటున్నారు. పన్నుదారుడే నేరుగా పంచాయతీ ఖాతాకు చెల్లింపులు చేస్తున్నందున అవి పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి చేరతాయని అంటున్నారు. అయితే సాంకేతిక సమస్యలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా పంచాయతీ ఖాతాల్లోకి జమ అయిన నగదును పంచాయతీ కార్యదర్శులు డ్రా చేసి, తిరిగి ట్రెజర్ అకౌంట్‌లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రతి లావాదేవీపై రూ.150లు, రూ.200లు చొప్పున నగదు కట్ అవుతుంది. దీంతో వసూళ్లు అయిన పన్నులకు, బ్యాంకు ఖాతాలో ఉన్న నిల్వలకు వ్యత్యాసం ఉంటుంది. ఇది కార్యదర్శులపై భారం పడుతుంది. ఈ సమస్యను పరిష్కరిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా ఇంకా సమస్య కొనసాగుతుంది. నిధులు దుర్వినియోగం కాకుండా ఉండటానికి ఈ విధానం మంచిదే అయినప్పటికీ సమస్యలు పరిష్కరించాలని సెక్రెటరీలు కోరుతున్నారు. నగదు కట్ అవకుండా ఉంటే ఇది మంచి విధానమని అభిప్రాయ పడు తున్నారు.

సమస్యలు పరిష్కరిస్తున్నారు

కె.శ్రీదేవి జిల్లా పంచాయతీ అధికారి

ప్రారంభంలో సమస్యలు ఉంటాయి. వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నాము. దాదాపుగా పరిష్కారం అయ్యాయి. ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటినీ పరిష్కరిస్తాము. పన్నుల వసూళ్లలో పారదర్శకతకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం మంచి ఫలితాలను ఇస్తుంది. దాదాపు అన్ని పంచాయతీల్లోనూ డిజిటల్ విధానంలోనే పన్నుల వసూలు ప్రారంభం అయ్యింది.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్‌లో డిఇఒ శైలజ

ప్రజాశక్తి-గుంటూరు

సదరన్ ఇండియా జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రూప్ విభాగాల నుండి 18 చొప్పున మొత్త 54 నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, కొత్త ఆవిష్కరణలను దారి తీస్తాయన్నారు. గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించినప్పుడు శాస్త్ర సాంకేతిక ఫలాలు సమాజానికి అందుతాయని, అందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంఇఒలు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరరావు, ఎపిసిఒఎస్‌టి జిల్లా కోఆర్డినేటర్ ఎస్.కె.గౌసుల్ మీరా, రిసోర్స్ పర్సన్లు, పాఠశాల హెచ్‌ఎం వసుంధర, ఉర్దూ పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.ఖాసిం, డిసిఇబి సెక్రెటరీ జి.లలిత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు మూడు విభాగాల నుండి మూడు చొప్పున మొత్తం 9 మందిని ఎంపిక చేశారు. టీచర్స్ విభాగంలో ముట్లూరు జెడ్పీ హైస్కూల్, ఎస్ఎస్ఎన్ అండ్ హెచ్ఎస్ బ్రాడీపేట, సికె సిహెచ్ఎస్ మంగళగిరి ఎంపిక అయ్యాయి. అలాగే విద్యార్థి విభాగంలో కొర్నెపాడు జెడ్పీ మైస్కూల్, మందడం జెడ్పీ హైస్కూల్, చినకాకాని జెడ్పీహైస్కూల్, గ్రూప్ విభాగంలో బుర్రిపాలెం జెడ్పీహైస్కూల్, కొత్తరెడ్డిపాలెం జెడ్పీహైస్కూల్, గిరిజవోలు గుంటపాలెం జెడ్పీహైస్కూల్ ఎంపిక అయ్యాయి. వీరు ఈనెల 28, 29 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొననున్నారు.

ఎగ్జిబిషన్‌లో నమూనాలను పరిశీలిస్తున్న డిఇఒ

ముందస్తుగా క్రీడాకిట్ల పంపిణీ

ఎన్నికల సమయంలో గ్రామాల్లో యువతను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు క్రికెట్ కిట్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తుంటారు. వైసిపి ప్రభుత్వం ఈ సారి ఆడుదాం ఆంధ్ర పేరుతో ముందస్తుగా ప్రభుత్వ సొమ్ముతో క్రీడాకిట్ల పంపిణీకి సన్నాహాలు చేస్తుంది. గీత వారం రోజులుగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కిట్లపంపిణీ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు చెబుతున్నా దీని వెనుక ఎన్నికలలో యువతను ఆకర్షించాలన్న లక్ష్యం నిగూఢంగా దాగి ఉన్నట్టు తెలుస్తోంది. మరో వైపు పరీక్షల సీజన్ క్రమంగా ప్రారంభం అవుతున్న వేళ ఆడుదాం ఆంధ్ర నిర్వహణపై విద్యార్థి, యువజన సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి.ఫిబ్రవరిలో ఇంటర్ ప్రాక్టికల్స్, మార్చిలో ఇంటర్, టెన్తుపరీక్షలు జరగనున్నాయి. డిగ్రీ సెమిస్టరు పరీక్షల షెడ్యూలు విడుదల అయింది. గత నాలుగున్నర ఏళ్లుగా క్రీడారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం ఆకస్మికంగా ఎన్నికల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో పోటీలు నిర్వహించడం, ఆయాక్రీడా కారులకు కిట్ల పంపిణీ వెనుక ఎన్నికల ఎత్తుగడ అనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో క్రీడా మైదానాల అభివృద్ధిపై అధికారులు గత నాలుగేళ్లుగా దృష్టిపెట్టలేదు. నిధుల లేమితో ఈ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పటికీ క్రీడామైదానాల అభివృద్ధికి ఎటువంటి ప్రణాళిక లేదు. ఈనేపథ్యంలో ఆడుదాం ఆంధ్రకు ఔత్సాహిక క్రీడాకారుల నుంచి ఆశించిన స్పందన రాలేదు. క్రీడాకారులను ఎంపిక చేసే బాధ్యతలను వాలంటీర్లకు అప్పగించారు. వాలంటీర్ల ఇళ్లకు వెళ్లి విద్యార్థుల వివరాల నమోదుకు ప్రయత్నిస్తున్నారు. టిడిపి హయంలో కూడా క్రీడారంగాన్ని అభివృద్ధి చేయలేదన్న విమర్శలు లేకపోలేదు. క్రీడల అభివృద్ధికి గత 10 ఏళ్లుగా తగిన ప్రోత్సాహం లేకపోవడం, నిధుల లేమి, కార్పొరేట్ విద్యా వ్యవస్థ పెరగడం వల్ల ఔత్సాహిక క్రీడాకారుల సంఖ్య బాగా తగ్గింది. ఉమ్మడి జిల్లాలో పేరెన్నిక గన్న గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి గత 10 ఏళ్లుగా నిలిచిపోయింది. టిడిపి హయంలో పిపిపి విధానంలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. గత నాలుగున్నర ఏళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం కూడా ఈ స్టేడియం అభివృద్ధిపై దృష్టి సారించలేదు. చాలా ప్రాంతాల్లో క్రీడా స్థలాలను అభివృద్ధి చేయకపోవడం వల్ల ఔత్సాహిక క్రీడాకారుల సంఖ్య పెరగడంలేదు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి తొలుత గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయం యూనిట్ గా, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయం యూనిట్ గా క్రీడలను నిర్వహించాలని నిర్ణయించారు. సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలోను అక్కడ గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో, తదుపరి జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను పోటీలను నిర్వహించటానికి ప్రణాళిక రూపొందించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలలో 15 సంవత్సరాలు వయస్సు దాటిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని అధికారులు ప్రకటించారు. ప్రధానంగా క్రికెట్, బాడ్మింటన్, కబడ్డి, ఖోఖో , వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహణకు క్రీడాకారుల జట్ల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. వాలీబాల్ టీమ్ కి 12 మంది సభ్యులు, ఖో-ఖోటీమ్ కు 15 మంది సభ్యులు, కబడ్డీ టీమ్ కు 12 మంది సభ్యులు, బాడ్మింటన్ టీమ్ కి ఇద్దరు (2) సభ్యులు, క్రికెట్ టీమ్ కి 16 మంది సభ్యులు తప్పనిసరిగా ఉండాలన్న నిబంధనలు క్షేత్రస్థాయిలో ఇబ్బందికరంగా మారాయని పలువురు వాలంటీర్లు చెబు తున్నారు.

(ఎ.వి.డి.శర్మ)